మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 14.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 250 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 6-17. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 9-52 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 11-09 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 11-03 నుంచి పగలు 12-30 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-02 నుంచి ఉదయం 9-48 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-12 నుంచి సాయంత్రం 5-56 వరకు.



హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా ముగ్గురి నియామకం

› 9



## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్
- ఇటీవల సీఎం బీరేన్ రాజీనామా
- తదుపరి సీఎం అభ్యర్థి ఎంపికపై బీజేపీలో కుదరని ఏకాభిప్రాయం

› 7



## రజతోత్సవానికి సంసిద్ధం

# 19న బీఆర్‌ఎస్ కార్యవర్గ భేటీ

- కేసీఆర్ అధ్యక్షతన.. తెలంగాణ భవన్‌లో..
- రజతోత్సవ ఆవిర్భావ కార్యక్రమాల నిర్వహణ, బీఆర్‌ఎస్ సంస్థాగత నిర్మాణంపై విస్తృత చర్చ
- భవిష్యత్తు కార్యాచరణపైనా నేతల సమాలోచన
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): ఈ నెల 19న బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. 19న మధ్యాహ్నం 1 గంట నుంచి హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో ఈ సమావేశం జరగనున్నది. అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలతో విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతోపాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నట్టు కేటీఆర్ › 2వ పేజీలో



బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ గురువారం కలిశారు. తమిళనాడులో బీసీ రిజర్వేషన్ల గురించి తెలిపే పుస్తకంతోపాటు 69 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన నివేదికలను కేసీఆర్‌కు అందజేశారు.

## ప్రజల జీవితాల్లో కాంగ్రెస్ చీకట్లు!



› 3

- హామీల మోసం.. చిత్తశుద్ధి లేని పాలన
- కేసీఆర్ మౌనం.. బాబు, వైఎస్‌కు తెలుసు
- దమ్ముంటే కడియం రాజీనామా చేయాలి
- మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

# పతనం దిశగా కాంగ్రెస్



**20 శాతానికి ఓటుబ్యాంకు డౌన్**

ఇండియాటుడే-సీవోటర్ సర్వే

సర్వే జరిగిన సమయం జనవరి 2 - ఫిబ్రవరి 9

543 మొత్తం లోక్‌సభ స్థానాలు

78 కాంగ్రెస్ గరిష్ఠంగా గెలిచే సీట్లు

1,25,123 సర్వేలో పాల్గొన్న ప్రజలు

- ఇప్పటికిప్పుడు ఎంపీ ఎన్నికలు జరిగితే హస్తం పార్టీకి లభించేవి 78 స్థానాలే..
- గత ఎన్నికలతో పోలిస్తే 21 సీట్లు తక్కువ
- ఇండియాటుడే-సీవోటర్ సర్వేలో వెల్లడి
- తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాల్లో అసమర్థ పాలన, అంతర్గత కుమ్ములాటలు, అనాలోచిత నిర్ణయాలు వెరసి కాంగ్రెస్ పార్టీపై దేశ ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రతిపక్ష ఇండియా కూటమిలో పెద్దన్నగా చెప్పుకొంటున్న కాంగ్రెస్ తీరుపై ఆ కూటమి పక్షాలే బహిరంగంగా విమర్శలకు దిగుతున్నాయి. మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరిస్తున్నారు. వీటన్నింటినీ విశ్లేషిస్తే.. › 7వ పేజీలో

## 25 మంది ఎమ్మెల్యేల్లో అసంతృప్తి

- సర్కార్‌ను కూల్చేది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే
- అబద్ధపు హామీలతో పాలన అట్టర్‌ఫ్లాప్
- రాహుల్ పర్యటనను ఆపింది రేవంతే
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

› 3





## జైల్లో ఉంచేందుకా పీఎంఎల్‌ఏ?

- వరకట్న నిరోధక చట్టంలా తయారైందా?
- దాన్ని ఈడీ దుర్వినియోగం చేస్తున్నదా?
- హైకోర్టు కొట్టివేసిన తర్వాత కూడా నిందితుడిని కస్టడీలో ఉంచడమేంటి?
- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడిన సుప్రీంకోర్టు

> పీఎంఎల్‌ఏ ఉద్దేశం ఓ వ్యక్తిని జైల్లోనే ఉంచడం కాదు. హైకోర్టు క్వాష్ చేసిన తరువాత కూడా ఆ వ్యక్తిని జైలులోనే ఉంచాలన్న ధోరణిని కొనసాగిస్తే ఇక ఏం చెప్పగలం? 498ఏ కేసుల్లో ఏం జరుగుతున్నదో చూడండి. పీఎంఎల్‌ఏ కూడా అలాగే దుర్వినియోగమవుతున్నదా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: నిందితులను జైలులో పెట్టేందుకు హవాలా నిరోధక చట్టాన్ని(పీఎంఎల్‌ఏ) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దుర్వినియోగం చేస్తున్నదా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 498ఏ సెక్షన్(వరకట్న నిరోధక చట్టం) లాగానే పీఎంఎల్‌ఏ కూడా దుర్వినియోగం అవుతున్నదా? అని నిలదీసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారి అరుణ్‌పతి త్రిపాఠీ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. ఉత్తర్వును ఛత్తీస్‌గఢ్ హైకోర్టు › 7వ పేజీలో

## చెరువు ఎడారి..

బావుల్లో నీళ్లు లేవు.. కాలువల్లో కానరావు

ఎండిన పంట.. మండిన గుండె!

# చేను తడారి!



కుడకుడలో పొలంలో పురుగుమందు డబ్బాతో రైతు లక్ష్మయ్య

### పొలంలోనే రైతు ఆత్మహత్యాయత్నం


- గోదావరి జలాలు అందక ఎండుతున్న పంటలు › 2
- పురుగుమందు తాగేందుకు కాంగ్రెస్ కార్యకర్త యత్నం

- సాగునీరందక అన్నదాత కన్నీటి సేద్యం
- వేసవికి ముందే యాసంగికి కష్టకాలం
- ఎండుతున్న వరి, మక్కజొన్న పంటలు
- పశువులకు మేతగా వదిలేస్తున్న రైతులు
- మున్ముందు జటిలం కానున్న నీటిసమస్య

కరీంనగర్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జిల్లాలో వేసవికి ముందే యాసంగి పంటలు ఎండుతున్నాయి. కాలువల ద్వారా నీళ్లు రాక, బావులు, బోర్లలో నీళ్లు లేక సాగునీటి కోసం రైతుల కష్టాలు మొదలయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో బావుల్లో పూడిక తీసుకుంటూ, కొత్త బోర్లు వేయిస్తూ ఇప్పటి నుంచే సాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా రైతులకు గత యాసంగి సీజన్ నుంచి ఈ కష్టాలు తప్పడం లేదు. నిరుడు యాసంగిలో గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ పరిధిలో సకాలంలో నీటిని విడుదల చేయని కారణంగా ర్యాలపల్లి, నారాయణపూర్ తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ కింద ఉన్న చివరి ఆయకట్టుకు నీళ్లందక › 6వ పేజీలో

**ఇప్పటికే రాలిన మట్టిపూలు 426**

### రుణభారం..మరో బలవన్మరణం



- దిగుబడి లేక, రైతుబంధు రాక
- నల్లగొండ రైతు ఆత్మహత్య › 2

### • నేల మీదే చికిత్స



కేసీఆర్ చేపట్టిన టిమ్స్ నిర్మాణాలను రేవంత్ సర్కారు గాలికొదిలేసిన ఫలితంగా ఉస్మానియాపై నానాటికీ భారం పెరుగుతున్నది. రెండువేల పడకల సామర్థ్యమున్న దవాఖానకు అంతకుమించి రోగులు వస్తున్నారు. దీంతో పేషెంట్లను నేల మీద పడుకోబెట్టి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

### • నీళ్ల కోసం యాతన



సీఎం నియోజకవర్గంలో తాగునీటి సమస్యతో పల్లెలు తండ్లాడుతున్నాయి. రెండు నెలలుగా తాగునీరు అందక అవస్థ పడుతున్నామని, పక్షంరోజులుగా మరీ దారుణంగా ఉన్నదని పేర్కొంటూ కొడంగల్ మండలం టేకల్‌కోడ్ గ్రామ మహిళలు గురువారం ఇలా ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.

# సూదీ లేదు.. దూదీ లేదు

## పేదల వైద్యంలో ప్రభుత్వం విఫలం



- కేసీఆర్ హయాంలో చేరువైన పల్లె, బస్తీ దవాఖానలు
- రేవంత్ ఏలుబడిలో వైద్య సేవలను నిర్లక్ష్యం చేస్తున్నారు
- టీ డయాగ్నోస్టిక్స్ సెంటర్ల నిర్వహణలోనూ అలసత్వం
- 14 నెలలైనా వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష ఏది?: హరీశ్

> కేసీఆర్ పదేండ్లలో తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశానికే రోల్ మాడల్‌గా నిలిపితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఖ్యాతిని దూరం చేస్తున్నది. 134 రకాల రోగనిర్ధారణ పరీక్షలను పేద ప్రజలకు ఉచితంగా అందించేందుకు టీ- డయాగ్నోస్టిక్ సెంటర్లను గత ప్రభుత్వం ఏర్పాటుచేసింది. నాడు అద్భుతంగా పని చేసిన పల్లె, బస్తీ దవాఖానలు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నేడు ప్రజాదరణ కోల్పోతున్నాయి.
>
> \- హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని కీసర హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు తాళం వేసే దుస్థితి వస్తే ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ఏం చేస్తున్నట్టు? హైదరాబాద్ సహా నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో బస్తీ దవాఖానల పని తీరు దుర్భరంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? పల్లె, బస్తీ › 3వ పేజీలో



జాతీయరహదారి కోసం మహబూబాబాద్ జిల్లా సాలార్‌తండా వద్ద అధికారులు సర్వే చేస్తున్నారు. తమ పొలాలను ఇవ్వబోమంటూ సర్వేను అడ్డుకున్న మహిళలను అరెస్టుచేస్తున్న పోలీసులు

## ప్రాణం పోయినా భూములియ్యం

- సర్కారుకు తెగేసి చెప్తున్న రైతులు
- లగచర్ల పరిధిలో అసైన్డ్ భూసేకరణపై కలెక్టర్ సమావేశానికి రాని గిరిజనులు
- రోటిబండ, పులిచర్లకుంట రైతులకు అధికార యంత్రాంగం బెదిరింపులు

› 2

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply

Issued in the interest of consumers

IIFL FINANCE

కల మీది. గోల్డ్ లోన్ మాది.

% తక్కువ వడ్డీ రేట్లు*

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి

63 9111 9111

